13611

13611



# శ్రీముప్పాళ్ళ సీతారామ శతకము.

క్రాసపర్తివాసము

సత్తెనపల్లి తాలూకా దొడ్లేరుగ్రామ
నివాసియగు కేమిరెడ్డి వెంకటప్పారెడ్డిగారివల
నను గుంటూరు జిల్లా తాలూకా ము
ప్పాళ్ళగ్రామగృహస్థులును నగు మొట్ట బొల్లారె
డ్డి తలకోల ఫుల్లారెడ్డి గార్ల ప్రేరణచే రచి
యింపంబడి తద్ద్రవ్య సహాయముచే,

నరసారావుపేట భారతీవిలాస ముద్రాక్షరశా
లయందు ముద్రింపంబడియె.

మొదటి కూర్పు 500

1914

ఆర్యులారా!!!

ఇందుకథా సందర్భము లేకుండుటవలన పునరుక్తు లచ్చటచ్చటబడుచువచ్చినవి భక్తియే ప్రధానమని వ్రాసితినిగాని శాస్త్రజ్ఞానపాటవము వెల్లడించుటకుగాదు బాలకాలాపములెట్లట్లకృపావాప్తిగన్గొనవేడుచున్నాడను.

ఇట్లుసజ్జనవిధేయుడు.

భీమిరెడ్డి వెంకటప్పారెడ్డి.

శ్రీసీతారామచంద్రపరబ్రహ్మణేనమః

# శ్రీ ముప్పాళ సీతారామ శతకము

1. శా॥ శ్రీరంజిల్లు చతుర్భుజంబులును దూ - రీభూతపాపవ్రజం
బై రాణించు గదాది సాధనచయం - బావన్న సంరక్షణా
ధారంబై తగ బీత వస్త్రము కటి - స్థానంబునం గ్రాల సం
సారోత్తారకుడై చెలంగునల వి - ష్వక్సేనునిం గొల్చెద

2. మ॥ సిరికిం దావలమై శుభంకరము నై - చింతామయాధిప్రశ
స్తరుగావళ్యపహర్తమై సుజనసం - తానప్రదీప్తంబునై
గురుపాండిత్యనిధానమై విమతరా - ట్కుంభీంద్రపంచాస్యమై
ధరదొడ్లేరను పట్టణంబు వెలయున్ - ధర్మాధివాసంబునై॥

3. క॥ తత్పురి నిలయుడ శ్రీహరి
సత్పంక్తి జయుగళదీప్త - భావుడ బుధసం
సత్పరిసేవనరతుడవి
యత్పధికార్చనుడ వేంక - టప్పారెడ్డిగా॥

4. క॥ నను శ్రీరాము ప్రతిష్టకు
జనుడెమ్మిటకనుచు బాధు - జనులు పత్రికం
పినముప్పాళపురంబున
కనుపోయితి వారలెదురు - కొనహర్షముగా

5. గీ॥ దైవధరణీధవాచార్యదర్శనమున
కరుగరాదందురిలభ _ క్త - కరములనని
బరగనక్షత్రమాలసద్భక్తిఁగూర్చి
స్వామిసన్నిధిబలి - యింపజనెడుతరిని

6. చ॥ సరసుడుతత్వవేదినయ - సాంప్రమడు బత్తులవంశజుండును
త్పురసదనుండులక్ష్మయను - పూజ్యుడునాసఖుడేగుదేరసం
బరపడిపొంగియా సుజన - వర్యునిదోకొని పోయిరాఘవే
శ్వరునిగృహాంగణంబునస - భక్తివసించిపఠింపనెంతయుఁ

7. చ॥ నయనిధులార్యమానితుల - నామయులంబుజనాభదివ్యప
ద్వయభజనారతాత్ములుస - దానతపోషకులైనమెట్టుబొ
ల్లయతలకోలపుల్లయబ - లద్విషదున్నతవైభవాఢ్యుల
వ్యయచిరకీర్తి శోభితులు - భవ్యగుణుల్ననుజూచినేడుకఁ

8. గీ॥ పలికిరిట్లనివారలాపన్నిహారు
డైన శ్రీరామచంద్రుని - నవనిజాత
మాపురంబున నిల్పుటపాపహరణ
మనుచుమో -క్షసుసాధనంబనితలంచి

9. మ॥ ధరబంబూర్వమయుండటంచుజనము- ల్లక్ష్యంబుగాబల్కఁసు
స్థిరబాణాలకీవినుడై పరలునా - ధీవర్యువెంకయ్యచే
గరిమఁ విగ్రహముల్రచింపగనువే - ద్యంజేసితద్దేవులఁ
ధరనర్చించుటముఖ్యమంచుమదిలో - ధ్యానించిమేమంతటఁ

10. శా॥ దేవాగారముసర్వలోకనుతమై - దీపింపగట్టించిన
ద్భావాగారునిరామచంద్రుమహిజా - తంబావనిఁలక్ష్మణుఁ
సేవాసక్తిచెతద్గృహంబునప్రతి - ష్ఠింపంగరోచించిన
ధ్భావుల్ వేదవిధిజ్ఞులెవ్వరనిమ - త్స్వాంతంబులంగోరియుఁ

11. తే॥ దీవివంశోద్భవునిగులదీప్తసుగుణు
ధీయు వేంకటరంగయా - చార్యవిముఖ
సార్వభౌమునిగపరాంకుశకులజాతు
రంగసూచార్యసధ్వర - బ్రహ్మగాంగ

12. క॥ ఒనరింపబిలిచివిఘునన
ఘనవేదవిధిం బ్రతిష్ఠ - గావించితిరా
యనఘులకునూటపదులిడ
జనతతిసగపాన్నతృప్తి - సంతసమందన్

13. ఉ॥ మాకధిక ప్రియుండవ న - మానపుచుట్టమవింతె కాకవా
ణీకమలాక్షినీరసన - నృత్యముసల్పెడు సత్కవీంద్రయీ
లోకములోనసత్కృతివె - లుంగుగదారవిచంద్రులుండునం
దాకలభించెమీకదిబు - ధస్తవనీయముగారచింపగన్

14. క॥ కావునదద్దేవునిపై
భావుకముగశతకమొకటి - ప్రవచింపుముపు
ణ్యావహమనిసన్మానము
గావించిరిభూషణాంశు - కంబులనెలమిన్

15. ఉ॥ శ్రీరఘువీరునాత్మనుతి - జేయుటకంటెనుకార్యమెన్ననీ
ధారుణిగల్గియున్నదియె - ధన్యతగాంచదెమద్భవంబుసం
సారపయోధిదాటుటకు - సాధనకాదెయటంచుబొంగియీ
తీరునవ్రాసినాడను సు - ధీవరసత్కరుణావిశేషినై

వ॥ ఏతత్కృతిప్రేరకులైనమెట్టుబోల్లయవంశానుక్రమ మెట్టిదనిన

16. సీ॥ అఖిలదైవతకిరీ - టాంచన్మణి ప్రభా
స్థగితమైయెసగుని - త్యంబునెద్ది
సనకాదిసంయమీ - శ్వరహృదంభోజాత

భసలాయమానమై - బరగునద్ది
చరణాక్షతరుణీప్ర - శస్త్రశాపావహ
ప్రథవితకీర్తిచే - వరలునద్ది
దుష్కరపాపసం - దోహఘ్నమైనగం
గానదీజనకమై - గ్రాలునద్ది
యట్టిశ్రీవిష్ణుపాదమం - దఖిలధర్మ
నిలయమైనిష్కళంకమైయిలజనించె
గాపువంగడమహితసం - తాపమందు
బుడమిరేపులునైగొండ - రడరుకతన.

17. క॥ వారికిరెడ్లనుపేరని
వారితమైప్రబలె వ్వారి - వంశజనితులా
తీరునబిలువగదగికి
ధారుణివారలనుతింప - దగునవ్వారికి

18. తే॥గీ॥ అందుధర్మంబులకు - సుకృతావళికిని
పీఠకులునైనవారికు - ర్వీతలమున
మెట్టువారనిజగతిగ - న్నట్టుపుణ్య
ఘనులకెల్లరకును తల - కట్టనంగ
బరగువారికితలగల - వారలనుచు

19. తే॥గీ॥ ఇంటిపేరులుగలిగెను - హితలమున
శబ్దసంస్కార రహితులౌ - జనులుబిలిచి
రెలమితలకోలవారని - తలగలాన్వ
యులనుచివరకునాపేరె - యొనరెజెడక

20. క॥ ఆరెండువింశములుతమి
మీరమిధోబాంధవమున - మెలగుచుధర్మా

చారమువదలక వెలసిన
పారక్రుపఁ దినదినప్ర - వర్ధనమగుచుఁ

21. సీ॥ వెలయునేపట్టణం - బలఘుధర్మజ్ఞాన
కలితమై శుభదమై - పొలుపుమిగిలి
జక్కులదారకన్న - మిక్కిలిరొక్కము
ల్గలరేడు లెచ్చోట - గలసియుండ్రు
పున్నెంబులకుబలు - భోగంబులకుతావు
గలదనుకీర్తిచే - గ్రాలునద్ది
బ్రిదలసిబత్తిచే - బెరుమాళ్లనేప్రాల
గొలుతురెల్లప్పుడు - గోర్కెలూర
నట్టివిఖ్యాతిచేతనీ - యవనిలోన
మీరుముప్పాళపురమందు - మెట్టువారు
భద్రకరులగుతలకోల - వారునధిక
నంపదలసౌఖ్యములనుండి - పెంపుగనిరి

22. తే॥గీ॥ అందుమెట్టన్వయాబ్ధిహి - మాంశుడనగ
బుట్టెబేఁరెడ్డిగండుట్ల - పుణ్యగోత్రు
డాత్మసతియందుగాంచెన - య్యాంబుమీర
నాత్మజులవేంకయనుగురి - వయ్యఘనుల

23. క॥ వారలలో వెంకటరె
డ్డీరసబుణ్యాత్ముడనగ - నెంతయుకీర్తిఁ
మీరిగుణధామలక్ష్మాం
బారమణివరించిమతుల - భవవిరహితులఁ

24 శా॥ గోవిందయ్యనునచ్చయాఖ్యమరియుంగొండయ్యబొల్లయ్యల-
లావణ్యాకరురామయాఖ్యుచినబా-ల్లారెడ్డిబేఁరెడ్డినిఁ

లీవిఁ వేంకటసామిరెడ్డిగనబా - టింపంగనాశంతనుం
డావైయచ్చరనిమ్నగన్వసువుల - ట్లత్యంతసంపన్నులఁ

25.క॥ అందారవకొమరుడుబంధ
సందోహవిగణ్యమాన - చరితుడుసుగుణా
క్రందుడుచినబొల్లయన
న్నందరమెరఘూద్వహార్చన - పరుండలవిఁ

26.ఉ॥ ఆమహితుండు సద్గుణగ - ణాన్వితమైదనరారుపావన
శ్యామలవంశజాతసతి - శాంతినుబ్బమబెండ్లియాడియు
ద్దామయసుతుడై ప్రబలె - ధార్మణిశ్రీరఘురామమూర్తికిం
ప్రేమగలట్టిభర్తనని - ప్రీతిజనుల్దనుసన్నుతింపగఁ।

వ॥ ఏతత్కృతిప్రేరకుడైన తలకోలపుల్లారెడ్డి వంశానుక్రమంబె ట్టిదనిన.

27.తే॥గీ॥ ప్రధితతలకోలవంశదీ - పకులనంగ
విమలగోరంట్లగోత్ర ప్ర - వీణులనగ
నవనిపచ్చయ్యరెడ్డిపా - పయ్యరెడ్డి
జననమందిరిభాస్కర - చంద్రులగతి

28.క॥ అందగ్రజుండుపండిత
సందోహసురద్రుమంబు - సదమలగుణుడా
నందమయుకృష్ణునామక
దుందుభిగతికృష్ణనామాభి - ధుంగనెనెలమిఁ

29.తే॥గీ॥ పాపనాఖ్యుండుగనపుత్ర - వరులశేష
నాఖ్యుసంగయ్యనాగయ్య - లనుసుగుణుల
సకలజనములువారల - సన్నుతింప
వృద్ధిగాంచిరిధర్మస - మృద్ధులగుచు

30. శా॥ ఆకృష్ణుండలకృష్ణుసత్కటదయా - వ్యాపారితఀసద్గణా
నీకుండిద్ధరగాంచెబుత్రకులని - ర్ణిద్రోజ్జ్వలచ్ఛారుస్యలఀ
సాకారాంగులవెంకయాఖ్యనలపి - చ్ఛయ్యఀసుధాభుగ్భవా
స్తోకైశ్వర్యనిధానులఀసుజనసం - స్తోత్రావ్యచారిత్రులఀ

31. తే॥గీ॥ అందువేంకటరెడ్డిస - మాఖ్యుఁడుర్వి
నాత్మసతిగాగలింగమ్మ - నమలమతిని
వేంకటనగేశ్వరుండలి - వేలుమంగ
విధమునవరించిమించెస - ద్వృత్తసరణి

32. ఉ॥ ఆయనఘుండుబొల్లయను-నప్పయగొండయబుల్లయాఖ్యలఀ
ధీయుతులన్నయాన్వితుల - దీనదయాళురగీర్తికాములఀ
కాయజరూపులఀ హృదయ - కంజనమర్చితవాసుదేవులఀ
తోయజనాభుబాహువుల - తోనమదీప్తులగాంచెనల్వురఀ

33. తే॥గీ॥ వారిలోనకనిష్ఠుండు - వర్ధమాన
సచ్చరిత్రుండు పుల్లయ్య .సజ్జనాగ్ర
ఖ్యుడై ధర్మనిలయుఁడై - గ్రామరైన
భక్తినీయనకుద్దిరె - వ్వరిలననగ

34. ఉ॥ ఆతలకోలవంశకల - శాబ్ధిహిమాంశుడుపుల్లయాఖ్యుడ
బ్జాతయశోవిలానుకరి - వర్గవిదారుడుఘంటవంశనం
భూతనునిర్మలాత్మగుణ - భూషిణినాయలివేలమఀసరో
జ్జాతశరుండుమున్నరతి - చాప్పనబెండిలియైజగంబునఀ

35. క॥ సతతమతిభక్తిదనసతి - చరణసేవ
మరువకనొనర్పశ్రీరఘు -వరునియంఘ్రి
సరసిజంబులపూజనే - మరకప్రబలె
సకలజనసమ్మతుండని - జనులుబొగడ

16. తే॥గీ॥ కూర్మి మెట్టన్వయునితల - కోలకులుని
ధాత్రిగండుట్లగోరంట్ల - గోత్రనిధుల
బొల్లయనుపుల్లయనురామ - మూర్తి నిరత
మాయురారోగ్యదీప్తుల - జేయుగాత

శ్రీసీతారామాయనమః



# శ్రీ ముప్పాళ సీతారామ శతకము

1. శా॥ శ్రీమత్కౌస్తుభహారశోభితనత - క్షేమంకరాకారగీ
ర్భామాధీశగిరీశముఖ్యత్రిదశ - వ్రాతార్చితాసీరద
శ్యామానందశుభాంగభక్తజనక - ల్పాసర్వలోకాధినా
థాముప్పాళపురీశప్రోవుమికసీ - తారామచంద్రప్రభో

2. మ॥ ఘనుడౌనయన్నభట్టుశంభుకవితి - కన్నాగ్నిహోత్రీసుధీ
జననంసేవితుమల్లమాఖ్యునియశో - నందీప్తశ్రీసోమపో
తనముఖ్యాదికవీంద్రులంగొలుతువ - త్యంతంబుశ్రద్ధార్ఘణో
భనసంపత్తినొసంగబెంపమిమ్ముచు - ప్పాళేశసీతాపతీ

3. శా॥ శ్రీమంచ్చింతలపాటిసోమయగురున్ - సేవించివిద్వన్నుతో
ద్దామప్రౌఢప్రబంధసంఘటనమే - ధాశాలిసంగీత సం
గ్రామాసింధురగాన్వయుంగొలుతు ధీ - రగ్రామణిన్మద్గురు
స్వామిన్ వేంకటసత్యవీంద్రుహరి ము - ప్పాళేశ సీతాపతీ

4. శా॥ శ్రీకిన్ సౌఖ్యనివాసమై శుభదమై - శ్రీవత్ససంశోభితం
బై కారుణ్యరసాంచితంబయి స్వభ - క్తానంద సంధానమై
వైకుంఠాతగు మీయురస్థములదే - వా కంటి నేమంటినో
పాకారిప్రముఖామర ప్రణుత ము - ప్పాళేశ సీతాపతీ

5. మ॥ రమకుం జెప్పక చేత శంఖమును చ - క్రంబున్గదం బూనభా
వమునందల్పక జారుచేలమను వ - ప్పన్దాల్పకన్నక్రరు
ద్ధమతంగాధిపు గావ బోవయటులన్ - ధ్యానింతునో దైవస
త్తమ ముప్పాళపురీశ బ్రోవుమిక

6. మ॥ గతినీవేయని వేయువార్లి జెనమ - సాకారంబు గావింతుసం
తతముం దీనజనావనప్రథితసం - ధాశాలిదుష్టాభ్రమా
రుతసంసారదురంతతాపచయని - ర్ధూతాచచ్చారిత్రస
త్కృతముప్పాళపురీశ ।

7. మ॥ దయనీకగ్గల మార్యసన్నుతసమ - గ్రంబీవు బంధింపని
శ్చయభక్తిన్నికతంబు నందుదుతరో - జంబార్లి దాగట్టపై
నియతిన్ రాల్పగృపా కటాక్షములదా - నింజూచి చేసంటియ
వ్యయసత్కీర్తి మొసంగ లేదమునుము - ప్పాళేశ

8. శా॥ స్వామీ మీ భజనాంచితాత్ములకునా - పత్సంతతింగూర్చిదు
ష్కామప్రావృతచిత్తులై మెలగునా - చండాలురంగూల్చను
ద్దామప్రక్రియ నేగుదెంతుగదని - త్యంబట్టి నిన్గొల్వరా
దాముప్పాళపురీశ

9. మ॥ జగదారాధ్యసనందనాదికమునీ - శస్తోత్రవాహీకృతా
భగనాధాయఖిలేశ్వరుండవనినే - ప్రార్థించునాన్నాడసాం
పుగగారుణ్యరసేక్షణంబులనుప్రా - పుంజేరగానిమ్మునన్
దగముప్పాళపురీశ

10.మ॥ నిగమంబుల్వినుతింపజాలవనుచు - న్నీరూపునెవ్వారుగా
నగలేరంచువచించుశాస్త్రములని - న్నంబోకుడన్నింటవిం
తగదోచున్నిజమంచుభక్తులనస - త్యంబట్లుగాన్పింతువో
తగనుప్పాళపురీశ ॥

11.శా॥ ఏనీమాయకుజిక్కలేదనుచుదా - నెంతేవడింబల్కన
న్మానంబుంచకనారదుంబడతిగా - మానాథగావింపవే
దీనాళీష్టదలోకముల్మనుగుమీ - దీప్యన్మహామాయచే
భానూద్దీప్తిపరద్యుతింబలెనుము - ప్పాళేశ॥

12.మ॥ తమకుందల్లియొసంగినట్టిజిలవ - చ్ఛాపార్తివాయగ్రాభుజం
గమలోకేశుమిమ్ముగూర్చితపముం- గావింపదాక్షిణ్యభా
వముచేనాతనికెయ్యగానిలుపవే -ష్టద్మాత్మయోదైవతో
త్తమముప్పాళపురీశ॥

13.శా॥ నీపాదద్వయమాత్మనిల్పివిషయా - సీకప్రసక్తుండుగా
కాపద్బాంధవయెవ్వడొప్పునతడే - యానందసందీపితం
బై పాపప్రవిదూరమైవరలునీ - ప్రాపుంగనుంగముక్తిద
వ్యాపారానినుపీడజాలసికపు - ప్పాళేశ॥

14.మ॥ భవబంధంబులడంతువంచుసుగతిం - బ్రాపింపగాజేతువం
చవినాభావసురూపకుండవనిదే - వానమ్మిమిమ్మాత్మసం
స్తవనంబెంతయుజేయుచుంటికరుణాం - చద్దృష్టివీక్షించుమా
ధవముప్పాళపురీశ॥

15.మ॥ ఎపుడేలాగునదుర్మదాంధులనునో-యీశాబడంగూల్పసా
ధ్యపడుంగూల్చెదవట్లమున్నునిరవ - ద్యద్దోర్బలుండైనకీ
శపతిన్వాలినిచెట్టుచాటుగొనిభా - స్వత్సూనుగేహంబుదై
వపతీచేర్చవెయాశ్రితావనుడవు - ప్పాళేశ॥

16.శా॥స్వామీకేలుబవల్లరణ్యవసతిం - బర్ణాంబుసూర్యాంశువుల్
ప్రేమంగోలికృశించిఘోరతపము - త్వేడ్కన్ ధరంజేయును
త్రాముప్రస్తుతదర్శనంబిడవుసా - ధ్యంబేనినుంజేరనా
ధాముప్పాళపురీశ॥

17.శా॥ఓపూర్ణామరిగర్వఖండనహరీ - యోగప్రదీపావనుం
జేపట్టంగదవేయటంచుమునినుతిం - జేయంగనేపూరుషుం
డోపున్సంతతమట్టివాడెఘనుడై - యొప్పున్ జగంబందునీ
ప్రాపుంజేరనుమీదగన్మ్రకృపము - ప్పాళేశ॥

18.మ॥కరముల్మోడ్చినిరంతరంబుమిము వేడ్కంగొల్తు నెక్కంతస
త్కరుణాంజూడుమనంతశాయిజగదం - తర్యామివేదాంతభా
స్వరచిద్రూపనతాలికల్పనుజనా - బ్జాతాళిఖద్యోతశ్రీ
ధరముప్పాళపురీశ క్రోవుమికము - ప్పాళేశ ।

19.మ॥ మునుమువ్వంకలనాతిమెట్టినుకృతం బుర్జేసెనోసత్కృతం
గనితద్వైకృతిమాన్పిమోక్షమతివే గంబిచ్చితౌగాద మీ
ఘనశాసణ్యముదేని గూర్పదిలశ్రీ - కాంతాధిపా జేతుబారి
ర్ధనముప్పాళపురీశ ।

20.మ॥ ఘనుడవ్వాడిలమీకృపాకలితుడై - గర్వప్రమత్తారిఖం
డనచక్రోజ్వలబాహమాధవచిద్ఘా - నందస్వయాపాసుధీ
జనసంసేవితగాంచు సత్కరుణనొం - చర్జన్మసాఫల్యమిం
దనెముప్పాళపురీశ ।

21.మ॥ గతినీవేపతివీవెలోకములకుం - గంసారియెల్లప్పునా
మతినీభక్తిదొలంగనీయకగృప - న్మన్నింపవేత్రుంపవే
క్షితినన్నేచడుశాత్రవప్రతతినో -క్షీరాబ్ధివాసాయహా
ర్పతిబింబాంతరవర్తిచక్రధరము-ప్పాళేశ।

22.మ॥ జనుడై యంధర సత్కుశాకలితుడై - సమ్యక్సుఖంబందుధీ
ఘనుడై నంజనుడై విపత్తులకుపా - త్రుండై నమీనసత్కృపం
బడయంజాలిన వాడు తావకదయుం - బాపింపలేనట్టి యా
తడు ముప్పాళపురీశ ॥

23.మ॥ భజియింతున్నిరతంబు వేదశిఖర - ప్రాసాదసంచార స
ర్వజగన్మోహనరాగ పశార్ఙ్గధరదే - వ్యోవమకోటీరసీ
రజరాగాంశుసముజ్వలత్పదముని - వ్రాతేష్టదా గారుడ
ధ్వజముప్పాళపురీశ ॥

24.మ॥ జననంబెత్తగ జేయు బంధులకిలా - శాకల్గజేయుంగపా
వనసంవర్తనమెందుకోనిలుపవూ - బ్రహ్మాండభాండోదరా
కసనవార్యొరిలమిమహాత్మ్యసురమా - [illegible]
[illegible]సముప్పాళపురీశ ॥

25.మ॥ దురితంబుల్గను జేసినాకబుధసం - దోహంబులం జేరిధి
క్కరణంబుం బొనరించినాడ చెలిసెక్ - గాకిల్లితిన్నీవనీ
చరణద్వంద్వమునింక దిక్కవరుధా - జాతేశవీక్షింపనీ
ధరముప్పాళపురీశ బ్రోవుమిక ॥

26.మ॥ [illegible]రు లేరు దేవతలలో - సత్యంబు నిత్యంబు శ్రీ
[illegible]బికటంచుజాటదబ్రసి - ద్ధంబై తగ ధాత్రినా
[illegible]క్తులబ్రోచుచోననిజగ - [illegible]త్రిఖ్యాతనిర్దుష్టసుం
దరముప్పాళపురీశ ॥

27.మ॥ [illegible]చోనిలువకో [illegible]యంతటన్నిండియుం
[illegible] మోహనంబిడకనం - శోధింపగాన్పింతువా
[illegible]కలంకామదినట్టినివ్వఢువసా - ధ్యంబెట్లగుక మోక్షసా
ధకముప్పాళపురీశ ॥

28. మ॥ ఎవరేతీరునగొల్వ మానసములం - దేలాగు కాంక్షింతు[illegible]
భువినాలాగునదోచి కామితములం - బూర్ణ[illegible]
నవకోటిందయగాచు వాడవ్రజగ - న్నాథా[illegible]
ధవముప్పాళపురీశ॥

29. శా॥ స్వామీ మీకొక ఖేదమున్నదియెదు - ష్ట్రవ తమ్ముల్గంతు[illegible]
మోమీ దివ్యమహాత్వమెల్ల జగతిన్ బోధ్యంబ హైనైను
శ్రీరాముండా దశకంఠు భ్రాతుడైనం - దాక్షిణ్యమీవుంచ లే
దా ముప్పాళపురీశ॥

30. మ॥ [illegible]రించకు లేచి దేవతలగా - సింబెట్టుచున్ దోర్బలో
ద్ధతివర్తించుచు ధర్మముల్ జెరుచుచున్ - దర్పింపగా వారియు
న్నతి[illegible]గింప వె ధర్మరక్షణకురా - ణంగొల్తు నే సాధుప
ద్ధతి ముప్పాళపురీశ॥

31. మ॥ జటలుంగాలిపటంబులు న్మరియు [illegible] న్మొ బొప్పగా వాల్చియం
తటదంభవ్యవహారవర్తనల[illegible]ంబు గీడించువా
రటుమీ సన్నిధికేగుచెం[illegible]పై - నీ నన్ను ముల్లాసి మీ
దటముప్పాళపురీశ

32. మ॥ సురరం[illegible]వ్యా[illegible]
ర్వాకలం[illegible]ద్రవంబగుచునే
దకనా[illegible]భవన్ని[illegible]ముమ[illegible]
ద్రకముప్పాళపురీశ॥

3[illegible]. మ॥ ఇలనవ్యా[illegible]
ధిలకేయున్నదు గారవింతువు[illegible]
గిలివంద్లిచ్చిన[illegible]

[illegible]యముల్ప్రాపుచు భక్తసత్కృతములం బల్మారు గూహారించుచున్
[illegible]యుల్వీరగర్వ సాకృతులనీ - యుర్విం బ్రదీపించుచున్
[illegible]ర్ణులు బ్రోచుచుండు మనువున - న్నావంగరానిమ్మునీ
[illegible]ముప్పాళపురీశ ॥

35. మ॥ ప్రభుడా సేవకసంస్తరం [illegible] - [illegible] దూరమా
ధామంబల్ల కుంభ మందెనగని - [illegible] ముప్పాళయు
గ్రామంబందు వసించుచుంటిట జగ - [illegible] బుంటి కా
దా ముప్పాళపురీశ ॥

36. శా॥ శ్రీరామారమణీమనోహరకృతా - [illegible]
ద [illegible] నశపీతవసనా - [illegible]
తా రామాధిపగారుడధ్వజభుజాం - [illegible] దే
[illegible]రక్షింపుముస్వంతతం బెలమియు - ప్పాళేశ ॥

37. శా॥ నీపాదద్వయు [illegible] నిల్పియుండే - [illegible] భక్తినో
యూపద్బాంధవ [illegible] - [illegible] తువాముస్నా
తాపంబ [illegible] - [illegible] రక్షింపవే
[illegible] నశదంతివత్సము - ప్పాళేశ ॥

[illegible]ముఖ్యాతి [illegible] - [illegible] ముట్టివా
[illegible]రన్నగలర - [illegible] రింపజా
[illegible] క్తిగొల్చుటయొ - [illegible] ప్రావందగా
[illegible] జనాళికిలము - ప్పాళేశ ॥

[illegible] వితతిం - [illegible] ప్రాకృతి
[illegible] మందిరంబుగానిని - [illegible] ప్రమోదంబు
[illegible] లక్ష్మణుండునుగుణ - [illegible] పాదద్వాయు
[illegible] గొల్పగనిల్చినాథగడము - ప్పాళేశ ॥

40.మ॥ సురమానిప్రకరంబులు గ్రగఫలభు - క్కుండాలసంప్రాపిత
స్ఫురదాపన్నిచయంబులార్పమనిసం - స్తోత్రంబుగావించవే
గిరమాదుష్టకదంబ ముంచునివిఃయో - గిధ్యేయరక్షించవే
పరమాత్మామిముగొల్వనేవిఃకొదము - ప్పాళేశ॥

41.శా॥ శాపట్యంబునగారక క్రతువుపి - కంబాడఃగాఃంపను
ర్వ్యాపారోద్ధతిపంచరించు దనుజ - వ్రాతంబుల్ సాఃయిల్
దాపుంజేర్చి నిరంతరాయముగద - ద్యజ్ఞంబుఃపాఃంపవే
పాపాంభోదసమీర దాశరధిము - ప్పాళేశ ॥

42.శా॥ దేవానీకమునందు నెక్కుడగళ - క్రౌంజాలకున్ త్రియా
భావ్రాద్భూతవిరోధికార్ముకముశం - భద్భాహుసామర్థ్యమెం
తేవర్ధిల్లగద్రుంచిభూఃసుతవయః - దేవేరిగాగొంటిస
ద్భావాగారత్రిలోకవినుతనము - ప్పాళేశ ।

43.మ॥ భువిలోవంబిత్రువాక్యపాలనము ను - ప్పంజేయఃిడఃగరా
దవివేకంబున నైనసంచు జనులా - ఱోనమ్మగాదంక్షియా
జ్ఞవెసంగానసభూమికేగతివియా - శాధర్మముఃన్నిల్పనో
భవనాశంకరధర్మరూపుడవు - ముప్పాళేశ ।

44.మ॥ నిరతంబిర్విధికాన నాంతరముల - [illegible]గొల్చను
త్సరసంజేరుచుతంచుదెల్పుగతిభా - స్వద్వల్క[illegible]
కరవాఃఖుండికలంధరించి వెసను - గ్రారణ్యవా[illegible]
వరభక్తావనసక్తినేగితివిము - ప్పాళేశ ।

45.శా॥ మాకిచ్చోటఱనమ్ముడైన దనుక - న్యా[illegible]
ఘాకూలంకషచిత్తులైమెరయుభ - క్తవ్రాతముల[illegible]
వ్యాకారంబునగానుకించెదవుదే - వాయెట్టిధీమంద ప్రా
పాకారిస్తుతసత్కృపంగనుముము ప్పాళేశ ।

46.మ॥ సతతంబుర్ భువనైకదీపితముని - స్సాంద్రప్రభాస్తోకభా
సితముగ్రాఘపయోధరానిలముసం - సేవావళిప్రస్తుతం
బతిమాధుర్యముగానరామమ్మృదుళ - బ్దాభిఖ్యశేకొంటిస
ద్వ్రతిముప్పాళపురీశ ॥

47.మ॥ హరియుద్యంగ్యడవంచరూపకుశవం - చవ్యక్తుడంచుర్ సదా
మొరపెట్టగ్నవేదశాస్త్రములుమి - మ్ముమ్మైథిలీకాంతతో
వరదివ్యాకృతితోశుభంగుడవై - వ్యాపించితిచ్చోటనో
నగదాభక్తజనానగార్థముఖము - ప్పాళేశ ॥

48.శా॥ కాయన్యాకరభాస్వదన్వయశశీ - కల్యాణసంధాయకా
సీరేజాతదళాయతాక్షజలదో - స్మీలచ్ఛరీరాశుభా
కారాసీపదపద్మముల్మదినిని - కృంబెట్టుపూజింతుదు
ర్వారంబౌభవబంధమూష్పమికము - ప్పాళేశ ॥

49.మ॥ జగతిన్ భూతమయుండవేకద రమా - సాధ్వీమనోనాథయే
లగరాదాయొకభంగిజీవతతిమే - లాపక్షపాతంబుని
ల్పగలేవాస్థిరభక్తిగొల్వదగనా - పద్మాక్షసేమంబెయి
ప్పగిదిన్ సేవకుగష్టపెట్టుటకుము - ప్పాళేశ ॥

50.మ॥ అకటాపుట్టినదాదిలోకవిషయ - వ్యాపారపారీణతన్
వికలజ్ఞానుడనైమిముంగొలుచుత్రా । వీణ్యంబుసంధిల్లకూ
రకదుఃఖంబులవందికుందితిజగ - ద్రక్షాకృపాధ్యక్షత
ప్పకసన్నాప్రముమీపదంబువిడము - ప్పాళేశ ॥

51.మ॥ ధనధాన్యంబులునాలుబిడ్డలునును - ద్యక్షేత్రముల్ శాశ్వతం
బనిరేయుంబవలేజనుండుమదిలో - నాశక్తిచేమిమ్ముప్రా
ర్థనసేయండాయాతంపుఘోరనరకాం - తర్వర్తియైకుంపపా
వనచారిత్రయునవతింబకటకా - ప్పాళేశసీతాపతీ ॥

52. మ॥ నిగమాంతస్తుత నీవరూపుడవువ - ర్ణింపంగనిమ్మాత్మ క్షిసాం।
పుగసాకారముదాల్చుటారయ మమ్ముం - బోషింపనేకానప।
న్నగభుగ్వాహయమోగ్రగదండనకు జెం - దన్ భీతినేముక్తి నొం।
దగముప్పాళపురీశ ॥

53. శా॥ సేవన్ సద్గతి గాంచునీకుదపముం - జేయన్ వృధాకష్టమా ।
నేవీక్షింపగ జాలమన్నిలయమో - యీకాంచరమ్మించుస।
ద్భావుల్ శంభువిశూద్రుభూమిసురడిం - భవ్యాజివైద్రుంచిస
ర్భావుల్లుండగ మోక్షమిచ్చితి ము - ప్పాళేశ ॥

54. మ। రసబ్రహ్మాది సురాళిమానసములన్ - రంజింపగాజేయుటన్ ।
వసుధాధీశ్వర రామనామమనువ - ప్పంచాల్చినావాసనా ।
ధ్వసంసారమరంతతాపహరణ - వ్యాపారివై గంటి శ్రా ।
వసచేతోస్థితతారకాహ్వయము ము - ప్పాళేశ ॥

55. మ॥ అతిసౌందర్యము బూనిశూర్పణఖ మా - యావేషమొప్పారనా।
యతమోహంబున బొందుమన్న గనిదు - ష్టాయుంచు గారించు
టల్ । క్షితిలోనేకసతీవ్రతంబునిలువం - జేయంగనేకాదె శ్రీ।
పతిమోచింపజగత్స్వరూపుడవు ము - ప్పాళేశ ॥

56. మ॥ బలిమిన్వాలి పరాభవింపగిరిపై - వాసంబుగావించి మి।
మ్మొలమిన్ రక్షణకై నుతింపబ్లవగా - ధీశత్వముం గూర్చితీ ।
వలపాధోకుహామిత్రపుత్రునకు నీ - శాదీనసంరక్షయే ।
ఫలమంచీయిలనిల్పగోరివారిము - ప్పాళేశ ॥

57. మ॥ ధరణీదేవతలందు సాత్వికముప్రా ।ధాన్యంబుతాత్రంబు శ్రీ।
కరమేకూడదటంచు దెల్పగతిపే- కన్ భార్గవాధీనము ।
స్తరదోర్వీర్యము విగ్రహించుమిష చే - తన్ లాగితే గాదె శ్రీ ।
ధరముప్పాళపురీశ ॥

58. మ॥ భువిలో నెంతయొనర్తు నో ఫలము ది-మ్ముం బొందు వాం తేయటం
చువిధూతాఘము యొసుంగ జేయు గతిమీ - శుద్ధస్వరూపంబునా
పవమానప్రభవుండు గన్గొనగ జా - పణ లేదె కీర్తింతుమా
ధవము ప్పాళపురీశ ॥

59. మ॥ సుతులం గూర్చిన నీవు సంపదలు న - చ్చోసంపదల్ గూర్తు వే
నితనూజాతుల నివ్వ వేటికిది యో - నీరేజపత్రాక్షయా
గతిగల్పించుట కేమి హేతువు యెరుం - గ శక్తులెవ్వారహో
పతితత్రాణపరాయణుండవిలము - ప్పాళేశ ॥

60. మ। ధరమీ కిష్టతముండ డెవ్వండో యతడు - ద్రవ్యంపదల్ గాంచునో
ధరణీభృద్ధరముల కుచేలుసతిమో - దంబొప్ప నైశ్వర్యవి
స్ఫురితుం జేయవె నిర్మలాత్ముడనుచుం-బుణ్యాత్మ మీ భక్తులై
వరలంగా వలెజన్మసార్థకము - ప్పాళేశ ।

61. మ। వరుశాపాహతిగా ననాంతరమునం - బాషాణమై యున్న దృ
క్చరణాబ్జాక్షిని పాదరేణుకలితం - గావించి ధన్యాత్మమై
వరలం జేసితి వ్రామహాత్మ నినుగొ - ల్వ లోపమేమయ్య శ్రీ
ధరము ప్పాళపురీశ ।

62. మ॥ మరువన్ మీ మృదునామసంస్మరణరా - మాదీనసంత్రాణభీ
కరహస్తాగ్రగదాప్రహారశమితో - గ్రాఘాసురానీకశం
కరలేఖర్షభపూజితాంఘ్రి జలజా - కంజాక్షసన్గొల్తునా
దరణం జూడు గృపాకటాక్షములము - ప్పాళేశ ।

63. మ। మొరకుల్ కౌరవులు సభాంతరమునన్ - మూర్ఖత్వముం జెంది యి
ట్లరకేచీరెలనూడ్చి రేమిగలద - య్యా బ్రోవ రావయ్య శ్రీ
హరి వేగంబ యటంచు ద్రౌపది మదిన్ - ధ్యానింప గానక్షయాం
బరసంభాసిని జేయ వేగొలుతుము - ప్పాళేశ ।

64. మ॥ కురుయోధవ్రజముగ్రబాణతతిఁగ - గ్రోత్రై వెసం బారఁగా
దరుమం జేపడినట్టి నోర్బలమునీ -. దాసుండు బంధుండునౌ
నరునందెక్కుడిదీ వెసంగినదెశ్రీ - నాఘానరుం జూడుమ
వ్వరుసంబూర్ణకటాక్షవీక్షణలము - ప్పాళేశ ॥

65. శా॥ నీసామర్థ్యమెఱుంగ లేక జడత - న్నీ చాతుర్యత్రై కౌరవుల్
గోసంబూనిచలంబుజూపగడితే - స్తున్నార్చవన్మాడిక యు
ల్లాసంబొప్పగదివ్యరూపమునులీ - లం జూపవేమానిహ్వా
బ్బాసా వారలుదిక్కునీవెయనము - ప్పాళేశ ॥

65. మ॥ ఎవరి న్నేడుమనింక నా వెతలుహా - యెవ్వారికిం జెప్పిగోం
దువినీలాంబుదశోభనాంగకృతకృ - త్యుం జేయుమీపట్లదు
ర్భవసంఘంబులడంపుమీజగములం - బాలింపగా నీవెక
ర్తవుము ప్పాళపురీశ ॥

67. మ॥ జలధింగోలకుదెచ్చినట్టిఘనదో - స్సారుండ వైకుంఠనీ
వలుగన్ లోకములెల్లదల్లడిలుదు - ష్టాళిస్వాధింపంగశి
ష్టులంబ్రోవంగదనేగుదెంచితివిని - స్తుల్యప్రభావాకృపా
వళితాపాననుధన్యుంజేయుమికము - ప్పాళేశ ॥

68. మ॥ రఘువంశాంబుధిచంద్రసాంద్రకరుణారాశీసుధాంధోభియా
తిఘనోత్కృష్టసమీరచక్రధరప్రా - ర్థింతుంగటాక్షించునా
యఘసంతానముద్రుంపుమయ్యవిడనీ - యంఘ్రుల్సదామి
మ్ముబ్రోవ్ల ఘనుండెవ్వడు లేడు దైవములను - ప్పాళేశ ॥

69. మ॥ దురితవ్యాపృతినిర్భయుండగుచుదు - ర్గోర్దుష్పడై యేచియా
ధరనెల్లన్వడిజూపజుట్టగనిగ్రమం - దంజేతునీదుష్టుభీ
కరశాతాసినటంచుభర్మవయుం - గంజాప్తభూపానముర
వరదా చేర్చితిలోకరక్షణకుము - ప్పాళేశ ॥

శా॥ నన్నే వారలు పూజసేయుమనరో యె-న్నండు దుష్కృతఘ్నుం బ
చున్నిచ్చల్ మదభిఖ్య నేరుమదిసం-స్తోత్రంబుగాపింతురో
యన్నా వారలయంద బాయననియా-హా యుండ వేరోగనం
వన్నాధ్యాత్మనివేశ బ్రోవుమిక-ముప్పా॥

71-మ॥ గనుగొన్నన్నుతియించినన్ జపములం-గావించినన్వేడ్కవం
దనముల్ జేసిన వారిపాతకములం-తంబొందగా జేతునా
ఘనసంఘంబుల మారుతంబుగతిని-క్కంబించు నాలాగునో
వనజాతాక్ష శ్రితాళి బ్రోచితివి-ముప్పా॥

72.మ॥ దివముం బ్రాకినసీరధిన్మునిగినన్-దృక్కర్ణలోకంబును
ద్దవడింబోయిన ద్రుంతునిక్కముగ మ-ద్భక్తాళి నెవ్వారుదా
మవమానింతురో వైరమూనిధర న్వేనవ్వారినంచుఁ జలో
ద్భవజాతస్తుత బల్కితీవు కృపము-ప్పా॥

73.మ॥ జగముల్ సృష్టియొనర్ప బెంప నడపన్-శక్తుండవౌ దేవప
న్నగరాజన్యశయాన యోగిజనమం-దారా త్రిమూర్త్యాత్మ బా
యగ రానట్టి దురంతకిల్బిషముల-య్యా ద్రుంచి నీయందు జే
ర్పగ రాదా భువనోదరా సదయము-ప్పా॥

74.మ॥ అగళద్దుర్భరభక్తిసంశ్రితుని వి-ద్యాశూన్యు నవ్విష్ణుచి
త్తుఁ గృపన్విద్వరు జేయబండితతతిం-దూలించి వాదాడిని
ల్పగ లేదా భువనప్రసిద్ధముగ దే-వా నీమతం బట్టి నిన్
భగవంతా కొలువంగ నేమికొదము-ప్పా॥

75.మ॥ ఒకభక్తుం డధనాంగనాసురతసం-యోగాత్ముడై వేడ బా
యక యుష్మద్గృహ భర్మపాత్ర నిడియ-య్యా తద్విధిం గాంచియా
రకులా భక్తుని బట్టనక్షణమె యు-ద్ధిందోచి కైవల్యదీ
పకునిం జేయవ వేశ్యలోకలిపిము-ప్పా॥

76 మ॥ శకటాకారము దాల్చి మీకుకపకృతి-స్వల్పంగ మీ పేటనో
పికగా పుంశినరాత్రి సాధము నిదో-గ్వర్యంబు ద్రుంగక రథాం
గక ధారాహతి గూల్చినాడవు జగ-త్కర్తా మహాహీశత
ల్పక యేమాయలు సాగుమీ యెదుటము-ప్పా॥

77. శా॥ చోరుండై ధరనన్యగ్రవ్రతతిసం-క్షోభింపనై జేచ్ఛదై
వారక సొమ్ము గడించి నిత్యము భన-ద్భక్తాళిసంరక్షణా
ధారుండా తిరుమంగయాఖ్యునకు వే-సాత్త్వ-త్కృతింబొందిదే
వారత్యింపవె మోక్షమిచ్చిదయము-ప్పా॥

78. మ॥ ధరనప్పట్టునసర్వధర్మములు నంతంబందునూ యెప్పునీ
వరభక్తావళి దుష్టమానవులచే-బల్బాములంగాంచునో
నరిసీవప్పుడు దోచి కాచెదవుని-ర్ణిద్రప్రభావంబునన్
వరదా నత్కృపనన్ను గావుమిక ము-ప్పా॥

79. మ॥ మునిశాపాహతిదుర్వికారతనుడై-ముప్పొంది యుగ్రాటవిం
జనగా కొక్కడనుండి జీవతతినా-శంబందగా జేయు నా
చెనటిం దుష్టగబంధు హస్తయుగముల్-ఛేదించిది వ్యాకృతిన్
వనజాక్షా దయదివ్యవేగొలుతుము-ప్పా॥

80. మ॥ కుటిలత్వంబున మానులన్మ్రసవుచున్-ఘోరాద్భుతాకారుడై
పటుసంరంభము చేవనిన్మలగుక్ర-వ్యాదున్విరాధున్మహా
చటులాస్త్రంబుల గూల్చి శాపవిగతాం-చఛ్రీయుతుం జేయవే
పటుభక్తిన్వినుతింతు బ్రోవుమిక ము-ప్పా॥

81. మ॥ సురనాధోద్భవు గెల్వజాలు నుకొయంచున్ సంశయం బంది యా
తరువుల్ ద్రుంచుము నాశరాసనము జే-తం బూని యొక్కమ్మునన్
ధరపై గూల్పవెనప్త తాళముల బ-ధ్నప్రోద్భవుండద్దిరా
పరమాత్మండవని సంస్తుతింపవారిము-ప్పా

82. మ॥ విను వేనింద్రజుని వ్యథం గెరలిన-ట్వాగ్రెళ్ళగా నూకుదు
గను సుగ్రీవుఁడటంచు బర్వెతము నా-గన్పట్టునా దుందుభి
తృణదాటోగ్రశవంబు వాకసముదా-కన్మిట వేనుం గుటన్
వనజాతాయసదృగ్బలాఢ్యుఁడవు ము-ప్పా॥

83. మ॥ అకటా రాతను లేమి నీకపకృతిన్-వర్తించి రవ్వారి నం
తకు జేర్పం జను నేయటన్న మహిజం-గాంచ న్విలోకించి మ్రో
రణులై వన్మును లంగలుం జెదరువై-రం బూని నాకద్దియే
ప్రకటోగ్రాపకృతంబటంచన వెము-ప్పా॥

84. మ॥ ఖరముఖ్యాసురవర్యులూర్జితభుజో-గ్రస్ఫారసారంబుకి
స్నరసిద్ధామరమౌనిసాధ్వసదమై-న్యాయుష్మమై యొప్పఁ బ్రీ
కరతన్వర్తిలగాంచి వారిహతులం-గావించితౌ కక్కుండవా
పరమాత్ముండనఁ నీవె పోతలపము-ప్పా॥

85. శా॥ నీ చేజచ్చిన మేలు రావణుని చే-నిస్తృష్ణాణంబందగా
నీచంబంచు మృషైణరూపధరుడై-నిం జేరి మారీచుడ
య్యా చేజిక్కక నేచ వేగశితభ-ల్లాస్ఫోటితుం జేయవే
ప్రాచుర్యోన్నతి దైవమా వెఱుకము-ప్పా॥

86. మ॥ సుగుణోద్దామ జటాయు వెట్టిసుజన-స్తోత్రార్హా కర్మంబు దా
నొగిఁ గావించె నె పూర్వజన్మమున శ్రే-యోదాయముల్ వైరిప
న్నగపక్షీంద్రము లై నమ్మికరముల-న్వాతాప్తసంస్కారమొ
ప్పగఁ గాంచెన్ భవబంధముల్దొలఁగ ము-ప్పా॥

87. మ॥ భువనవ్రాతము మోహపాశముల నె-ప్డుం గట్టి వానిట్లునే
నవలీలం గనుడన్న మాడ్కి-వనమా-నాహారపాశాళిజ
క్కువెరందాల్చిన భాతి గన్పడితిచ-క్రీ గాద యెన్నిమ్ము సూ
ర్యవశం బేజగదంతరాత్ముడవు ము-ప్పా॥

88. మ॥ ధరనుగ్రాఘశతంబులైననడగుం-దధ్యంబు మన్నామమం
స్మరణంజేసిననిట్టులన్నగతినా-సర్వాగ్రపాపాళిచెం
పరిశీలింపగరాష్ట్రలంచితివిరా-మాభక్తసంత్రాణమె
వ్యసనంజేయుటకేగదాతలపము-ప్పా॥

89. మ॥ సురనాథుండమరీమణుల్గొలువని-స్తుల్యాభ్రయానంబునం
దరుదెమ్మన్ననుబోకమీదరిశవో-ద్యత్కాంక్షవీక్షించునా
శరభంగుండలరంగదోఁచితివియూ-స్వర్భోగమున్మిమ్ముత్త
త్పరతంజూచినదానికీడగునెము-ప్పా॥

90. మ॥ సతతంబాత్మభవత్పదద్వయమునా-సక్త్యాత్మగీలించిని
ర్వృతిదాయంబెదమిమ్ముజూచుటకున-ర్ధింగొల్చుమౌనీంద్రసం
తతిరక్షింపగనాయగస్త్యముఖుబ్బం-దారర్షివర్యోటజ
ప్రతతింజూచుచుద్రొక్కుచుంజనితిము-ప్పా॥

91. మ॥ జలచారుండనధర్మవర్తనులనా-శంబందగాజేతుని
ష్కలుపాళిందయద్రోతువన్నగతివీ-క స్వేదహర్తిన్నదీ
ట్సులసంవాసినిసోమకుక్షమనుదం-డంజేస్పవేమీనువై
పలభుగ్వాసులుసన్నుతింపవారిము-ప్పా॥

92. మ॥ ఘనతంబేర్చిపమోధిఘోరకమఠా-కారంబునంజొచ్చిమం
ధనగాద్ధత్యముచేతవీపునడలం-దాకొంటత్రైలోక్యపూ
జనసంభాజనకాస్తుభాబ్జవిలయే-చ్ఛంగాదెదుస్సాధ్యమా
పనిలాభించినజేయుటాప్పగదము-ప్పా॥

93 మ॥ ప్రళయాంభోధిధరాపురంధ్రిపయిగ-ర్వస్ఫూర్తిబర్వన్మహా
చలదృశ్యోగ్రకిటిస్వరూపమతికాం-క్షంబాల్చిమున్నీరునా
కులమొందించితిదంతకోటినిలను-క్కుంబూనిలేనెత్తికే
వలమేమోహాసతీమణీప్రియముము-ప్పా॥

94 మ॥ చెనటీమచ్చరణార్చితుం గుమతివై - చేదింపనుంకించితే
గననెప్పట్టున లేనునిన్న డతుజ - క్కనిల్వరాచూతమం
చున్నృసింహాకృతి భర్మకశ్యపునినీ - చుంజీల్చవే యాశ్రితా
వనదక్షుండననీ వెలేరోయలు ము - ప్పా॥

95 మ॥ ఒకపాదంబున భూమి నాకసము వే - రొక్కంటకోధించి పా
యక త్ర్యంఘ్రిణ బలినంట ద్రొక్కితివి నీ - య్యంబో చలంబో మహా
త్మకత ద్వారముగాచియుంకువట నీ - త్వంబావిధిం దెల్పునా
ప్పక సేవించెద ఖర్వరూపధర ము - ప్పా॥

96 మ॥ జనకాపాయకుడెవ్వడో యతని వం - శం బెల్ల నిర్మూలమై
చన జేయన్వలెనిట్టులంచని మహీ - శవ్రాతముల్ దోస్స్ఫుర
ద్ఘన తేజోగ్రకుఠారధారబొలియం - గా జేసితో కుండవా
వనజాక్షా భృగురామ్రముకుందను ము - ప్పా॥

97 మ॥ పరదారాపహరంబు జేయునెవడ - వ్వాడాత్మవంశాంతకుం
డరయుండంచు త్రిలోకభీకరునిదై - త్యగ్రామణిం బంక్తికం
ధరు సీతాపహరోపధిం గనలి పు - త్రిభ్రాతృయుక్తంబుగా
పరమాత్మా యమునిల్లు జేర్చితివి ము - ప్పా॥

98 మ॥ ధరమర్త్యావనముఖ్యసాధనముల - త్యంతంబి వేయంచు భీ
కరగోదారణశస్త్రికాగ్రములు సా - కల్యంబుగా బూనిత
న్నరపాళి నాపహరావళింగినుకనం - తంబందగా జేయవే
వరదా చక్రిధరాగ్రజుండవగు ము - ప్పా॥

99 శా॥ మాకెవ్వారలు దిక్కు బ్రోవగదవే - మమ్మా శిలాసారమ
య్యాకారించెనటంచు నాగరులు దై - న్యోన్మాలురై వేడన
స్తోకప్రేక్షిదదుగ్రవర్షమడగం - దూలంబునన్నెత్తవే
పాకారిస్తుతశార్ఙ్గివై వెనగము - ప్పా॥

100మ॥ నిజదారేద్ధసుశీలతాగరిమని-ర్ణిద్రప్రదోస్సారులై
యజశక్రాదులకోర్వరానిత్రిపురే-శాళిన్వధింపంగద
ద్రిజనీశాశ్యలశీలమార్పితివిబు-ద్ధత్వంబునఁ సంయమి
వ్రజసంపూజితపాదపద్మ హరిము-ప్పా॥

101మ॥ ధరధుర్యారతురుష్క-దుర్నయనితాం-తత్రాసమై మొప్పను
ద్ధరధారాస్ఫురితాశ్వశాతఖురఘా-తమ్లేచ్ఛశీర్షుండవై
వంథర్మావళినుద్ధరించుటకు దే-వా కల్కిరూపంబునన్
బరతేనుంటివి గొల్తు నిన్ను వమము-ప్పా॥

102మ॥ ఘనసంసారదురంతతాపహతులై-కంజాక్షతద్రక్షకుం-
నిను బ్రార్థింపకకల్లుదాంవిజనులై-నేలన్వడిం బొర్లువా
రిని వీక్షించియునంత్యకెక్కవగన-ర్థిం ద్రావగా క్షించు పా
వనశూన్యాత్ములభంగినేలనుకో ము-ప్పా॥

103మ॥ అనయుండై విపులావలేపమునసీ-తాబ్జాక్షిపై తాపటం
బునులేనత్తి చురుక్కనంగుచ యుగం-బుం ముక్కునంజీరిగ్రు
క్కునగా కాసురుడీవ్రనల్లగని ము-క్కన్వాయురక్షింపవే
వనరుణ్నేత్రినతామరాగుడవు ముప్పా॥

శా॥ కారుణ్యాంబునిధుల్ శ్రితేష్టఫలముల్-దూంత్యాకరుల్ యుష్మదా
గారపాంచితకర్మపారగులునై-కన్నట్టునా మెట్టుబో
ల్లారెడ్డిందలకోలపుల్లయగుణా-లంబుం సదా గావుమో
పారావారవిహారసత్కృపనువము-ప్పా॥ 104

105మ॥ నిరతంబుం భవదంఘ్రిసేవసలుపం-నిర్ణిద్రభక్తిం ద్రుప
ద్ద్వరసస్త్రంబును గట్టిసంతతముమీ-పత్కాజనిర్విఘ్నమై
వరలంద్రొమ్మిదినూర్లశంక్లగాల ము-ప్పన్నాన్యమై ఋద్ధిరా
పరమానందులగావుమయ్య కృపము-ప్పా॥

106 శా॥ ప్రేమం జింతలపూడివంశజుఁడు దూ-రీభూతపాపుండు నా
శ్రీమద్వేంకటరెడ్డి మీకు నిజన-ర్థిన్నాన్యమానట్లుగా
భూమిన్ బూజకు నూరు శెంట్లను గుణాత్ముండట్టి భవ్యాత్మునూ
స్వామీ రక్షణ సేయగావలయు ము-ప్పా॥
107 మ॥ హరియుగ్మేంద్రగ్రహాబ్జసంఖ్యదగు హూ-ణాబ్దప్రమాదీచవ
త్సరకార్తీకసితేతరంబయినప-క్షంబందు షష్ఠిన్ యశః
స్ఫురమౌ సౌమ్యపువాసరంబున బ్రతి-ష్ఠం జేసిరవ్వారు శ్రీ
వరమిమ్మాత్మపురింగృపం గనుము ము-ప్పా॥
103 మ॥ నిరవద్యప్రతిభాధురీణుని నృపా-సీనోత్తమాంగస్ఫుర
త్స్వరుకోటీరమణీఘృణీజ్వలితప-ద్మాంగుండునై గ్రాలు నా
తురగా వేంకటసత్కవీశ్వరుని వే-ధోవంశు శిష్యుండనీ
వరుసన్ వేడితి భీమిరెడ్డికులభా-స్వద్వేంకటప్పయ్య నీ
శ్వరసంపూజిత బ్రోవుమయ్య దయ ము-ప్పాళేశ సీతాపతీ॥

శ్రీసీతాలక్ష్మణహనుమత్సహిత శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

1 ఉ॥ ఏనిటువద్యసంతతిని-నెన్నితి శ్రీహరివైభవంబునెం
దేనియులోపముండినఁ-పేశులువిద్వఁసులద్దిదెల్పిస
న్మానముచేయుడీనతులొ-నర్చెదఁగచ్చరచేలరత్నమ
ట్లానఁగభృస్తవంబునతి-నందదెమెట్టులెసంగినన్మహిన్ ॥

2 సీ॥ అమలినగుణులుపే-రయకృష్ణయాఖ్యులే
మహితాత్మకులపితా-మహులుతలప
వేంకటరెడ్యభి-ఖ్యాంకులేనిర్మల
ధర్మసందీప్తుల-తండ్రులెన్న
వనుపముల్గొపింద-యప్పయాఖ్యాదికు
లెహ్వారిసోదరు-లిద్ధయశులు
పతిభక్తినిరతంబు-బరగుసుబ్బమయలి
వేలమ్మలెవ్వారి-ప్రియతనూజలు
సట్టిమెట్టుసువంశజుం-డైనబొల్ల
యాఖ్యునలకోలపుల్లయ్య-నముల రెడ్డి
వంశజలధిశశాంకుల-బరిదినంబు
తన్విత్రతమందిర-స్థరఘురామ
చంద్రుడేలుతసత్కృపా-సక్తిగాంచి

శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

సీ॥ శరణన్నమాత్రక-ర్బురరాజ్యమునకధీ
శునిజేయవేవిభీ-షణునివేడ్క
దిక్కు నీవేయని-మ్రొక్కినంతనెకపి
ప్రభుతకూర్పవెయర్క-భవునకెలమి
యర్ఘ్యమిచ్చినమాత్ర-నలరియోాతూాయత్తు
నిగజేయవెగుహు-నిభవహరుని
పాదరేణువ్రుకింత-బరవియహల్యపా
షాణత్వముడుపవే-సదయహృదయ
పరగనష్టోత్తరశతప్ర-పద్యములచె
నేడువాకందలమునూర్లు-వెలయగూర్చు
ఛేమియస్ఫుతమిలజని-నెనయజేయ
నట్టిజీవనమిడుము-జేపట్టిరామ॥

## శ్రీమన్ముప్పాళసీతారమస్తవరూపపంచరత్నములు.

1. సీ॥ శ్రీకరుణారసాం-చితవినిర్మలదీన
పోషణాధీనహృ-త్పుండరీక
భక్తజనాసీక-పాపసంచయతమో
భానుప్రదీపది-వ్యప్రతాప
జానకీమానినీ-స్వాంతసంచారకా
తూహలాయత్తని-స్తుల్యచిత్త
సురభయంకరగర్వ-పరిపూర్ణయామినీ
చరధరాధవులి-శత్కృపాణ
నన్నుదయజూడుమయ్యయ-నంతశయ్య
భక్తినర్చింతుదేవది-వ్యప్రభావ
బుధమనోబ్జాసముప్పాళ-పూర్ణివాన
దితిజసంహారసీతాస-హితవిహార॥

2. సీ॥ నిశ్చలచిత్తుడై-నిరతంబునీనామ

సంస్మరణంబు నే-జను మనల్పు
భవదాలయమునకు-భక్తిమై జనుదెంచి
సతతంబు నెవ్వడ-ర్చమునసేయు
నిలుచునెడ లేచు-నెడ కృష్ణరామ కే
శవయంచు నెవ్వడా-సక్తి నుడువు
సకలసౌఖ్యంబులో-నగునంచు మీరూప
మెవడు ధ్యానంబున-నెసగదాల్చు
నట్టిపరిశుద్ధుడకలంకు-డార్యనుతుడు
జననమరణము లేక నీ-జగతినుండు
బుధమనోబ్జాసముప్పాళ-పూర్ణివాస
దితిజసంహారసీతాస-హితవిహార

సీ॥ పరమానురాగసం-భరితుండవై గుహు
గాచిననాటియా-కనికరంబు
నెగ్గించితయు లేక-నెంగిలిపండ్లంది
శబరి నేలిననాటి-సంతసంబు
శరణుజొచ్చినవిభీ-షణుని వైరమడంచి
బ్రోచిననాటిసం-పూర్ణకరుణ
పవమానసుతుని గ్రీ-వంబుననధికుండ
వనహారమిడునాటి-యధికప్రేమ
స్వామి రానిమ్ము జూడుము-ద్దామకరుణ
నీదుసన్నిధిజేర్చి మో-క్షమ్మవినుత
బుధమనోబ్జాసముప్పాళ-పూర్ణివాస
దితిజసంహారసీతాస-హితవిహార

సీ॥ సరసానురాగసం-జనితపాత్రంబగు
సీతవామాంకంబు-జెందియుండ
నమపనుభక్తిస-మన్వితుండై సుమి
త్రకుమారుడు ఛత్ర-దండమలగ

నగ్రభాగమందున-నంజలీఘటితహ
స్తద్వయుండై వాయు-జాతుడొప్ప
రాక్షసాహిప్రక-రభయంకరాకృతి
గరుడధ్వజంబుమం-గలనుగ్రాల
దనరి నాడవుముప్పాళ్ళ-జనపదమున
భక్తఘటితాలయమందు నో-పద్మవయన
బుధమనోజ్ఞాసముప్పాళ-పూర్ణివాస
దితిజసంహారసీతాస.హితవిహార।

సీ॥ పుణ్యవంతుడు మెట్ట-బాల్లయ్యతరకోల
పుల్లయామాత్యుదయా-ప్రపూర్ణహృదయు
డవనినాచంద్రతా-రార్కంబుగా గుడి
గట్టించియాగమో-క్తవిధిని మూర్తి
నందుప్రతిష్ఠించి-యవనిదొమ్మిదియక
రములునైవేద్యోత్స-వములకొసగి
శతక మొక్కటిభవ-చ్చరణభక్తుడు బంధు
డగుభీమిరెడ్యన్న.యజానువేంక
టప్పయురచింపగా జేసి.యలరిసక్క
రించియీకృతివిభాతిన-ర్పించిరయ్య
బుధమనోజ్ఞాసముప్పాళ-పూర్ణివాస
దితిజసంహారసీతాస-హితవిహార।

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీమద్దొడ్డేటిపుర వాసియగుబత్తుల లక్ష్మయ్యగారిచే
చెప్పబడినపద్యములు.

1. క॥ శ్రీమత్సీతారామ
స్వాములముప్పాళపురిని-స్థాపించియశో
శ్రీమెట్టుబొల్లయాఖ్యుడు
భూమగుణుండుతలకోల-పుల్లయగనిరా

2. క॥ ఈరెడ్యన్వయులకుగల
కీరితిచెలివరపశబ్ద-కీలితకృతిరూ
పారూఢిగాంచితత్కుల
ధీరువేంకటప్పయాభి-ధేయునిబొందెర్॥

3. ఉ॥ శ్రీకరభీమిరెడ్డికుల-సింధుసుధాకరుడబ్జగర్భభా
మాకమనీయపద్యనజ-మండితనూపురనాదమేదురో
ద్రేకసదృగ్విలాసవిశ-దీకృతవాగ్రచనప్రసిద్ధవి
ద్యాకవితాధురీణుడను-దారగుణప్రకరుండు రెడ్డిగో
త్రాకరుడంగజాకృతుడ-హార్యసుధీరుడు వేంకటప్పయా
ఖ్యాకుడుసత్కవీంద్రుడిల-వాక్యులుమెచ్చబ్రపూర్ణభక్తిసీ
తాకమలానాథునకు-దక్షిణగాశతకంబుగూర్చిదా
వీకనొసంగెనర్పణగ-వేగదదాలయుకత్కలాత్మలం
బ్రాకటహర్షమూనరఘు-వర్యుడుసత్కృపజూడనభ్యతా
నాకవితాప్రభావముమ-హాద్భుతమియ్యదియొంచిజూడర
త్నాకరుడైనరామునిద-యంలభియించెనుకాకకల్గనే
యేకవికైనసంచునుతి-యింపగజూడగగోరెలూరుచే
గాకమనోహరంబుబుధ-గణ్యమునిస్తులశబ్దగుంభనం

బాగదయర్థగుప్తమఖ - లార్థపరీవృతమైమృదుక్తమై
శ్రీకరమైనదీని కవి - శీలురు నార్యులు భక్తులున్బుధుల్
వేకనుపట్టరేఫునవి - వేఱుతెఱుంగని యర్థమున్నదే
యీకవికిచ్చెరాముడు గ - రీయముగాతన పాదభక్తిని
లోకవిఖ్యబుధాత్రి సుక - వీశ్వరులెల్లరుమెచ్చగాననే
నీకవిగూర్చివ్రాసి పరి - తృప్తుడనైతిని లక్ష్మయాఖ్యుడన్
ప్రాకటబత్తులాన్వయ శు - భంకరుడన్ గురుకృష్ణమార్యునే
వాకలవాడ్జితప్రథిత - భావుకతత్త్వవిమండనార్యులా
రాకరుణారసేక్షణల - నారయుచీ సతతంబు ప్రొక్కెదన్ ।

సత్తెనపల్లి తాలూకా } దొడ్లేరు. }

ఇట్లుమిత్రుడు
బత్తుల లక్ష్మయ్య.

## శ్రీసీతాపతయేనమః.

## శ్రీ॥ పాటిబండ వీరయ్యగారిచే రచింపబడిన పద్యములు.

ఉ॥ శ్రీలలనాంశసంజనిత - సీతయు వామశుభాంకమందునన్
గ్రాలసుమిత్రనందనుఁడు - రాజితుడై కుడివంక నుండవి
ద్యాలలితుండు మారుతిని - యస్థితిముంగిటఁజేరి కొల్వఁగా
ప్పాళపురిన్వసించు నిను - భక్తినుతించెదనయ్య రాఘవా॥

2. శా॥ శ్రీరాజిల్లెడుచారువక్షమమల - శ్రీమించుకర్ణంబులున్
నీరేజాయతనేత్రముల్ రుచిరమౌ - నెమ్మోముఁజూపట్టసాం
పారన్ లక్ష్మణజానకీయుతుడవై - భాసిల్లునిన్గంటినో
కారుణ్యాలయ రామచంద్ర దయనన్ గాపాడుమా ప్రేమ్ముక్తైదన్

3. చ॥ మునుసుజనాళికెల్లభవ - మోహతమంబెడవాయఁజేయున
త్యనుపమసత్స్వరూపముద - యామతిఁజూపిసదాసుఖామృతం
బును నొనగూర్చియుర్వరను - బ్రోచినవాఁడవటంచుభక్తినే
ననిశముగొల్తుమీపదయు - గాబ్జములాత్మఘటించిరాఘవా॥

4 ఉ॥ నాదుగురూపదేశమున - నాటినతారకనామమింక్రియన్
నేఁడుఘటించెమన్నయన - నీరజముల్ పరితృప్తినొందఁగ
న్నాదనురాముమూర్తిగన - నాతనతాపస మ్మన్ని వాసనే
వేదనునన్యదైవముల - విశ్రుతకీర్తిదిగంతరాఘవా

5. చ॥ వనజదళాక్షమెట్టుకుల - వార్ధిశశాంకుడుబొల్లయాభిదం
డనఘుడు సత్యశీలుడు న - యాన్వితుడౌతలకోలవంశసం
జనితుడుపుల్లయాహ్వయుడు - చారుతరోజ్జ్వలమందిరంబుబెం
పొనర సృజింపనందునను - పైప్పవశించిన రామమూర్తినిన్

గనుగొనఁగల్గెధన్యతను - గాంచితిగాంచితినిత్యసౌఖ్యముల్॥
6.మ॥ కవిగణ్యుండలభీమిరెడ్డికులన - క్షత్రేశుడన్నత్తుస్వా
త్రవరుండై తగువేంకటప్పయమిమం-బ్రార్థించెనుత్కంఠతన్
నవపద్యప్రతతిన్సుధీవరవితా - నంబద్భుతంబందమీ
భవనోపాస్యులఁ బేరణందవమహా-త్వంబాత్మసద్భక్తిచేఁ॥
7.ఉ॥ శ్రీకరపేరయార్యకృప - జిన్మయతత్వవిలాసినయ్యుత
ర్వీకరశాయినిత్యపద - వీగతనిర్మలసౌఖ్యదాయినే
వీకరచించినాఁడనిదె - విశ్రుతభక్తినిపద్యరత్నముల్
ప్రాకటపాటిబండ్లకుల - భవ్యుడవీరయ నామధేయుడన్
నీకుసమర్పణంబుగను - నేడిదెగైకొనుమయ్యరాఘవా॥

సత్తెనపల్లితాలూకా }
దీపాలదిన్నపాలెం }

ఇట్లుభగవద్భక్తుడు
పాటిబండ్లవీరయ్య

(బ॥(శ్రీ)॥అమరవాదిరామకవిగారిచేరచియింపబడినసీసపద్యాష్టకము

సీ॥సూర్యాన్వయంబున - సూర్యాత్మలలరార
దశరథస్వామివి - దశరథునకు
జననమైతావన - జననాథుక్రతువుఁజె
న్నారిచిగౌతమ - నారిశిలత
వారించిమిధిలకే - వారితత్వరనేగి
మారారివిలుముద - మారదునిమి
మహితనయోద్వాహ - మహితోత్సవంబంది
జమదగ్నితనుభూభు - జమదమడచి
యడరునిన్నుబొగడ - నగునెశ్రీముప్పాళ
పుణ్యశీలమెట్టు - బొల్లయతల
కొలపుల్లయకృత - శాలసీతారామ
యమరవాదిరామ - యనుతభూమ

2. సీ॥ కైకానురక్తిలో - కైకానుభక్తిని
జేయవేబాయవే - స్వీయబుద్ధి
జనకనియోగంబు - జనకరోద్యోగంబు
బూనవేమానవే - మానసమున
స్వపురస్థితినివృత్తి - విపినస్థమునివృత్తి
సల్పవేదాల్పవే - సమయదీక్ష
గోత్రాతనూజాను - మిత్రాతనయులతో
వెడలవేతోడరవే - యడవిదిరుగ
నట్టినిన్నుబొగడ - నగునెశ్రీముప్పాళ
పుణ్యశీలమెట్టు - బొల్లయతల
కొలపుల్లయకృత - శాలసీతారామ

యమరవాదిరామ - యనుతభూమ

3. సీ॥ గంగదాటుచునెన - గంగబ్రోచితిభవ
. ద్గుణకీర్తనకరాస్య - గుహునిగుహుని
చిత్రకూటస్థలి - చిత్రకూటతరాగ
నాసగోసితిచుప్ప - నాతినాతి
సన్నుతుల్ సల్పుప్ర - సన్నమనస్కుల
నవనించితివిప్రతా - యతులయతుల
హరిఁ జుంచితివిమోహా - హరివైమహాచమూ
త్కారుసానుజునుద్గ - ఖరునిఖరుని
త్వన్మహాత్వమెన్న - దరమె(శ్రీ)ముప్పాళ
పుణ్యశీలమెట్టు - బొల్లయతల
కొలపుల్లయకృత - కాలసీతారామ
యమరవాదిరామ - యనుతభూమ ॥

4. సీ॥ దరిశనోద్ధృతజన - స్థానవాస్యధికార
కాకాసురాక్షివై - కల్యకారి
కారిపూగ్రకబంధ - కైతవాంబుదవాత
వాతాపిభోజ్యత్రి - వర్ణ్యమాన
మానఘోరపరాధ - మారణాకరశర
శరభంగకృతముని - స్తవనభవన
వనఫలదానపా - వనితభిల్లకుమారి
మారీచదర్పాంధ - కారమిత్ర
మిత్రవిహగరాడ - మేయముక్తిసుఖాను
భవదభవదఖండ - పటిమమెన్న
వశమె(శ్రీ)ముప్పాళ - వాసశీతారామ

యమరవాదిరామ- యనుతభూమ ॥

౫.సీ॥ వంపాతటిమహాను - కంపావటిమధీర
హనుమంతు గుణవంతు - గనసినావు
తరుచరాన్వయనేత్ర - ఖరకరప్రియపుత్రు
నెలమిమైజాలిమిమై - గలసినావు
తాళసాలాళిను - త్రాలకేళికనుక్క
కోలచేహాళిచే - గూల్చినావు
భిదురపాణితనూజు - బెదరులేనినుతేజు
శితబాణమునరాణ - జెండినావు
పట్టమర్కజునకు - గట్టినాడవయూరి
నీమహత్వమునుగ - నొపనాకు
వశమె శ్రీముప్పాళ - వాససీతారామ
యమరవాదిరామ - యనుతభూమ ॥

౬.సీ॥ ఇప్పించితివిలంక - బృథ్వీజకంభోధి
దాటించినీకన - ద్రత్నముద్ర
రొప్పించితివివన - ప్రోద్ఘాటనోద్భూత
రణహతాత్తాదిక్షే - మవరభుజాల
గప్పించితివిబహు - క్రవ్యాదకాలికా
పాళికోపరివాల - కీలికీల
దెప్పించితివిశరి - శ్రీకన్యకాసము
జ్వలశిరోమణినాన - వాలుకొరకు
నీదుబంటుచేత - నేయిట్టిపనులుజే
యించితింకనిన్ను - నెన్నవాకు
వశమె శ్రీముపాళ - వాససీతారామ

యమరవాదిరామ - యనుతభూమ ।

7. సీ। హరిసుతాదిక వీర - హరులుగొల్వగధృత
నారాసివారాసి - జేరబారి
శరముచేవినిహతా - శరముచేగర్వితా
గాధాధిపాధోధి - సాధుజేసి
నలునిచేరిపుదవా - నలునిచేవానరా
సీతాగజ్ఞాతాళి - నినెరపించి
కపులతోభూర్యనీ - కపులతోసురవిరా
సకలరీకసకలంక - సరగజొచ్చి
దైత్యులదిరిబెదర - దంచుడిగినసీమ
హత్వమెన్నలపి - యగునెన్నాటు
భవ్యతరముపాళ - వాససీతారామ
యమరవాదిరామ - యనుతభూమ ।

8. సీ। సహితబాంధవచమూ - నిహతుగాలోకవి
ద్రావణురావణు - జావమొత్తి
కదననిర్జీవిత - గహనాటభటఝాంట
ములపునర్జీవిత - ములనొనర్చి
యంహోవిభీషణు - డగువిభీషణునకు
ప్రబలాంకపృథులాంక - రాజ్యమొసగి
ప్లవగులుగొల్వవు - ష్పకమెక్కి సద్గుణ
వ్రాతతోసీతతో - స్వపురికరిగి
యధిపతిత్వమూని - తౌరశ్రీముప్పాళ
పుణ్యశీలమెట్టు - భోల్లయతల
కోలపుల్లయకృత - శాలసీతారామ

యమరవాదిరామ - యనుత భూమ ।

మ.। పారిముప్పాళ పురీనివాసులగు శ్రీ - బొల్లయ్య పుల్లయ్యలే
ద్దరుసద్భక్తి బ్రబలిష్ణ సేయునలసీ - తారామనామంబుదే
వరపేరఁ హితభీమిరెడ్డికులభా - స్వద్వేంకటప్పయ్యచే
తరచింపించినయిమ్మహాశతకముఁ - దర్శించిహర్షించిరిఁ
సరసైకామరవాదిరామయకవిఁ - సన్మార్గఖేలద్రవిఁ ।

నత్తెనపల్లితాలూకా }
బాలేమర్త్యగ్రహారం }

ఇట్లు
అమరవాదిరామకవి.

సంపూర్ణము.

| | | | |
|---|---|---|---|
| 2 | 18 | [illegible]వబ్బై | కలిసబ్బై |
| 6 | 20 | గృష్టయా | గృష్ణయా |
| 7 | 18 | కవిష్ఠుండు | కనిష్ఠుండు |
| ,, | 14 | సచ్చరిత్రుండు | సచ్చరిత్రుండు |
| ,, | 19 | సరోబ్జాత | సరోజాత |
| 9 | 4 | ప్రబో | ప్రభో |
| ,, | 5 | వయన్న | వన్నయ |
| ,, | 6 | సందీవు | సందీప్తు |
| 10 | 11 | తాచచ్చా | తాచ్చచా |
| 11 | 13 | పాదద్యయు | పాదద్వయు |
| 12 | 11 | సుజనా | మజనా |
| 13 | 8 | దయుం | దయం |
| ,, | 6 | దేస్తోవరు | దేవస్తోవ |
| 14 | 18 | గాలిపటంబు | గావిపటంబు |
| ,, | 17 | సుకరంబై | సుకరంబై |
| ,, | ,, | గోభా | శోభా |
| ,, | 19 | న్నివాము | న్నివానము |
| 15 | 2 | స్వీరగ | స్మీరగ |
| ,, | 14 | సుతియం | సుతిచేయం |
| 17 | 1 | ప్రభాస్తోక | ప్రభాస్తోక |
| ,, | 24 | నక | నార |
| ,, | ,, | కటయు | కటము |
| 21 | 4 | న్నాథ్యాత్మ | న్నాథాత్మ |
| ,, | 18 | న్విద్దరు | న్విద్వాసు |
| 22 | 1 | మీకుకపక్రృతి | మీకపక్రృతి |
| 24 | 10 | జూచుటకు | జూచుటని |
| 25 | 11 | లోక్కుండ | లోక్కుండ |
| 27 | 5 | మహాణాబ్జ | మహాణాబ్జ |
| ,, | 8 | గనుముప్పా | గనుముముప్పా |
| 28 | 6 | తాత్ముకుల | తాత్ములకు |
| ,, | 16 | తన్విర్మిత | తన్వినిర్మిత |
| 29 | 5 | రోతా | మోతా |
| 31 | 6 | యరుందునో | యమునసో |
| ,, | 10 | యాప్రవృత్త | యావృత |
| 32 | 17 | నభ్యూతా | నభ్యూలా |
| 35 | 6 | పేరయా | పీరయా |
| ,, | 9 | బండ్ల | బండ |
| 37 | 24 | ముప్పాళ | ముపాళ |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] |